RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 108 పేజీలు: 08 గురువారం02అక్టోబర్2025









RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

## పాపన్నపేట మండల ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు సంకు ఎల్లయ్య



ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1)పాపన్నపేట గ్రామ ప్రజలకు దసరా, దీపావళి,శుభాకాంక్షలు చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ సంకు ఎల్లయ్య పాపన్నపేట.

## పాపన్నపేట మండల ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు ఎండి చోటులి ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1) కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు ఎండి చోటు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఎండి చోటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాపన్నపేట.


## పాపన్నపేట మండల ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు పాత్లోత్ గోపాల్ నాయక్



ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1)పాపన్నపేట మండల ప్రజలకు దసరా, దీపావళి,శుభాకాంక్షలు చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ పాత్లోత్ గోపాల్ నాయక్ మొదలకుంట తండా.

## పాపన్నపేట మండల ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు ధర్మపురి రుక్కయ్య

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1) పాపన్నపేట మండల, గ్రామ ప్రజలకు దసరా, దీపావళి,శుభాకాంక్షలు చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత



దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ధర్మపురి రుక్కయ్య పాపన్నపేట.

## వైకుంఠ ధామంలో మొక్కలు నాటిన సీనియర్ సిటిజన్స్



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 అక్టోబర్ 2025.అంతర్జాతీయ వయోవృద్ధుల 35వ సంవత్సర దినోత్సవం సందర్భంగా , చెన్నారావుపేట మండల సీనియర్ సిటిజన్స్, గ్రామంలోని స్మశాన వాటికలో ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, మరియు వరంగంటి మల్లయ్య, కంది నారాయణ రెడ్డి, చందుల కృష్ణమూర్తి. అడుప సత్తయ్య, కోరె కట్టయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు



వాసుదేవ గౌడ్ ప్రజాగొంతుక ( ఉప్పల్) మల్లాపూర్ డివిజన్ కు చెందిన సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు 5వ డివిజన్ జనరల్ సెక్రటరీ వాసుదేవ గౌడ్ ప్రజలకు దసరా, దీపావళి,శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.అనంతరం వాసుదేవ గౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను అన్నారు

## ఘనంగా స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి వారి కుటుంబసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ .ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,డైరక్టర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు. బిజెపి మండల అధ్యక్షుడు ఉదయ్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్:: మద్దూరు మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగ ప్రజల అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల ప్రజలకు ఆయన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, చెడుపై మంచి గెలిచిన రోజే దసరా అని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని



ఆయన పేర్కొన్నారు. చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీమంచితనమే చివరికి విజయం సాధిస్తుందన్నారు. నేటి నుండి మండల ప్రజలందరికీ అంతా శుభమే జరగాలని దుర్గామాత అమ్మవారిని వారు కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## జీవితానికి తుది అంకం మరణం కానీ కొంతమంది జీవితాలు మరణం తర్వాత కూడా ప్రశ్నార్థకం ఎం డి ఆర్ ఫౌండేషన్



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 01 డబ్బు ఉన్నవాడు సేవ చేయడం ఒక సాధారణ గుణం సేవ చేయాలనే మనసు ఉండడం అత్యున్నతమైన మహాగుణం ఆ మహాగుణానికి నిజమైన ప్రతిరూపం మాదిరి పృధ్వీరాజ్ పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఉన్న మదర్ మేరీ ఓల్డ్ ఏజ్ హోంలో సుమారు పది సంవత్సరాలుగా నివసిస్తున్న ఆర్యవైశ్య కులానికి చెందిన శివ అనే వృద్ధుడు మంగళవారం రాత్రి కన్నుమూశారు శివ అంత్యక్రియలను ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ మరియు అధ్యక్షులు మధు స్వయంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మధు మాట్లాడుతూ ఎం డి ఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 683 పైగా అనాథలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించగలిగాం ఎం డి ఆర్ ఫౌండేషన్ ఉన్నంత వరకు ఎవరు ఒంటరిగ అనాథగా చనిపోరాదు అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నాం ప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఉంది వృద్ధులు అనాథలు చివరి శ్వాస విడిచిన తర్వాత కూడా గౌరవంతో వీడ్కోలు ఇవ్వడం మా బాధ్యత అలాగే ఫౌండేషన్ కార్యకలాపాలకు నిత్యం అండగా నిలుస్తున్న మాదిరి ప్రిథ్వీరాజ్ మరియు ఆయన కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు







## దేవి నవరాత్రి పూజలో పాల్గొని, అన్నప్రసాదాన్ని ప్రారంభించిన

తేదీ:30.09.2025 కేసముద్రం మండలం,కల్వల గ్రామం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారి దంపతులు కేసముద్రం మండలం కల్వల గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని, అన్నప్రసాదాన్ని ప్రారంభించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి-పద్మ గార్ల దంపతులు ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాసరావు,మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చితురాల వసంతరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, కమిటీ సభ్యులు కిరణ్,కూన శ్రీను,మనీష్ రెడ్డి,సాయి విష్ణు,రాజు,పవన్,విక్రమ్,దిలీప్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు...



## యువత క్రీడల్లో రాణించి జీవితంలో స్థిరపడాలి

శివాజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డబుల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలు.జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శివాజీ క్రికెట్ క్లబ్ నిర్వాహకులు మురళి,రవి,రమేష్,నరేష్ తిరుపతి,ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని డబుల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలను నిర్వహించినారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషిని ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఉపయోగ పడతాయని అన్నారు.యువకులు క్రీడల్లో రాణించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో మండల స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు తరాలు శారీరక ధారుఢ్యం,మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని కొనియాడారు.క్రీడల వల్ల జీవన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహ భావంతో క్రీడలను ఆడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,వివిధ గ్రామాల క్రీడాకారులు,రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు,యువజన సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



### ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు రావణాసుర బొమ్మ

## దాతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ చిలువేరులి

ప్రజాగొంతుక/ కేసముద్రం/ అక్టోబర్ /1కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ అనుబంధంగా గత 20 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపాలిటీలోని సమ్మి గౌడ్ ఫౌండేషన్



వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతుగా రావణాసుర బొమ్మకు దాతగా నిలిచారు..ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చేస్తున్నటువంటి రావణాసుర వద కార్యక్రమంలో నన్ను మీ కుటుంబ సభ్యునిగా భావించి మీతోపాటు భాగస్వామిని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా గ్రామ యువత యూత్ మాట్లాడుతూ... అన్నా మా గ్రామం నుండి మా యువత యూత్ అడిగిన వెంటనే స్పందించి దసరా ఉత్సవాలలో భాగంగా రావణ సుర వద కార్యక్రమానికే కాదు మీరు మా గ్రామంలో పేదింటికి ఒక బిడ్డగా ఆడబిడ్డలకు అన్నగా యువతకు సోదరునిగా గ్రామ ప్రజలకు ఒక బిడ్డగా మీరు చేస్తున్నటువంటి సేవలు మరువలేనివని సమ్మి గౌడ్ ఫౌండేషన్ పట్ల వర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### టీ.జే.ఎం.యూ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్

## సెక్రటరీ గా వలబోజు సుదర్శన్ చారి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాలతో తెలంగాణ స్టేట్ టీజేఎంయూ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఒకే స్టేట్ యూనియన్ లో సభ్యుడుగా, జిల్లా స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి యూనియన్ నియమ నిబంధనలతో పని చేసి ఇప్పుడు తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికైనందుకు చాలా



సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ యూనియన్ విధానాలు తెలుసుకొని ప్రతీ ఒక్క జర్నలిస్టు సభ్యులకు సహాయ,సహకారాలు అందిస్తూ అందరూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీ వలబోజు సుదర్శన్ చారి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులకు తన తోటి యూనియన్ లో పనిచేసిన ప్రతీ ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇక మునుముందు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కృషిలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశాల ప్రకారం తను నడుస్తానని తెలియజేశారు.రాష్ట్రంలో ఉన్న ప్రతీఒక్క జిల్లాలో కూడా తన వంతుగా యూనియన్ ఎదుగుదలకు కృషి చేస్తాని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఏ పదవులో ఉన్న సభ్యులకైన జర్నలిజంలో ఎటువంటి సమస్య వచ్చినా కచ్చితంగా అండగా ఉంటానని తెలియజేశారు.

## మద్దూరు మండల ప్రజలకు (దసరా:దీపావళి) శుభాకాంక్షలు.

### బిజేపి మండల నాయకుడు మేక సుధర్మ

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్::హిందు సంప్రదాయం ఆచరించే వాళ్లు ఎంతో ఘనంగా జరుపుకునే పండగల్లో విజయదశమి పండుగ ఒకటని, “మద్దూరు మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మేక సుధర్మ” అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజయ దశమి పండుగను దేవీ నవరాత్రులుగా



అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, నవరాత్రుల్లో భాగంగా చివరి రోజున విజయదశమి పండుగ జరుపుకుంటారని, అసత్యం పై సత్యం సాధించిన విజయాన్నివేడుక చేసుకునే సమయమే ఈ దసరా అని అన్నారు, మీలోని మంచితనం చెడుపైవిజయం సాధించాలని దుర్గామాతను కోరుకుంటున్నాని, వారుమద్దూరు మండల ప్రజలకు విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ఆయా రిజర్వేషన్లను అనుసరించి పోటీ చేయు అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని




బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జిల్లా పార్టీ సూచనతో నేడు మధిర బిజెపి కార్యాలయంలో అందుబాటులో ఉన్న కార్యకర్తలతో చర్చించారు.స్థానిక రిజర్వేషన్లను అనుసరించి అన్ని రకాల పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల కన్వీనర్ గుండా చంద్రశేఖర్ రెడ్డి నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు బాడిశ అర్జునరావు సురోజు కనకాచారి మోహన్ రావు ఎలమర్తి వీరబ్రహ్మం రామ యోగేశ్వరరావు దర్శి అనిల్ దినకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

## మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బాలస్వామి వినోద్.. మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ



సందర్భంగా గ్రామరాశి ఉత్సవ కమిటీ సభ్యులు యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పాగి బాలస్వామి చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు జర్నలిస్టులు దుబాసి రాజేష్ పసుపులేటి శ్రీనివాసరావు రావూరి కృష్ణ ప్రసాద్ వేముల నవీన్, కోన నరసింహారావు కోట వెంకట్ రమేష్ గద్దల ఇరుగు పుల్లారావు కళ్యాణ్ మంద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారి దర్శనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల పదవరోజు అమ్మవారు మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో



హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోకల మనోహర్‌గారు శివునికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనసన్మానం చేశారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలు ఆడి, కోలాటాలతో వేడుకలకు అందం చేకూర్చారు. భక్తులకు అన్నప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, కౌన్సిలర్ రమేష్ రావు, ధనరాజ్, రాములు, వేణు, నర్సింహ, హైమావతి, ప్రశాంతి, రాజేశ్వరి, జగదీష్, రమేష్, శ్రీనివాసులు, సైదులు, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత యువతి అనుమానాస్పద మృతి

భార్యాభర్తల మధ్య మనస్పర్ధలతోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం?ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం నాగుల్వంచ గ్రామానికి చెందిన భవ్య తన అత్తవారింటిలో (గోవిందాపురం ఎల్) నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు సమాచారం. భవ్య కు గత నాలుగు నెలల క్రితంబోనకల్ మండలం గోవిందాపురం (ఎల్)గ్రామానికి చెందిన అడపాల అనిల్ తో వివాహం జరిగింది. అప్పటినుండి భార్యాభర్తల మధ్య వివాదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో మనస్పర్ధలకు గురైన భవ్య ఇంట్లో ఎవరూ లేరు సమయంలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు నోటి వెంట బురుజు రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఒక ప్రైవేట్ హాస్పటల్ కు చికిత్స తరలించగా అప్పటికే ఆ యువతి మృతి చెందినట్లు డాక్టర్లు తెలియజేశారు. భవ్య మృతదేహాన్ని ఖమ్మం హాస్పటల్ నుండి అత్తవారి గ్రామం గోవిందపురం (ఎల్) కు తరలించగా సమాచారం తెలుసుకుని



ఎస్ఐ వెంకన్న గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు సమాచారం.



## శ్రీ సాయి దుర్గ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు, బహుమతులపంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్లు మండల కేంద్రం హైస్కూల్ సెంటర్ నందు శ్రీ దేవినవరాత్రలో భాగంగా శ్రీ సాయి దర్గ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవినవరాత్రులు ఘనంగా నిర్వహించాడం జరిగింది. ముందుగా దుర్గామాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి బతుకమ్మను చేసిన ప్రతి మహిళకు బహుమతులు శ్రీ సాయి దుర్గ యూత్ ఆధ్వర్యంలో బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తేళ్లూరి రమేష్ మల్లెల మహేశ్వరావు మోర్ల స్వామి అంతోటి రవి ప్రసాద్ మంద వెంకటేశ్వర్లు మోర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా డాక్టర్

## కే. లలితా దేవి బాధ్యతలు స్వీకరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొత్త అధికారి డాక్టర్ కే. లలితా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పదవీ విరమణ చేసిన డాక్టర్ వెంకటేశ్వరరావు స్థానంలో ఆమెను ప్రభుత్వం నియమించింది.డాక్టర్ లలితా దేవి ఇంతకు ముందు హనుమకొండ జిల్లాలో జిల్లా శిక్షణ బృందం ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. బాధ్యతలు



స్వీకరించిన అనంతరం జిల్లా కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి, అందరూ సకాలంలో హాజరై బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వ్యాధి నిరోధక టీకాల సరఫరా, వైద్య సేవల అమలు విధానాలపై జిల్లా ప్రోగ్రామ్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.పరిసరాల పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థలతో సమన్వయం పెంపొందించి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్య వంటి వ్యాధులను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి విధుల్లో చేరారు.

## దుర్గా భవాని మాత పూజల్లో కాంగ్రెస్ నాయకులు.

తూప్రాన్ పట్టణ కేంద్రంలోని మహంకాళి ఆలయంలోశివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 1 : మెదక్ జిల్లా.తూప్రాన్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాత వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చందాయిపేట సర్పంచ్ బుడ్డ



భాగ్యరాజ్ తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత దుర్గా భవాని సేవా సమితి అధ్యక్షుడు శాడ కోటేశ్వరరావు, సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా భవాని మాత ఆశీస్సులతో బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, గెంటియాల నాగరాజు, పన్నీరు రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాబోయే సర్పంచ్ అక్బర్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.




## బాణాల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దసరా పండుగ సందర్భంగా బల్మూర్ మండలంలోని బాణాల గ్రామంలో రెండు రోజులపాటు వాలీబాల్ టోర్నమెంట్ వైభవంగా జరిగింది. కాట్రావత్ రఘు టీంకి మొదటి బహుమతి పొందగా,సెకండ్ బహుమతి ఆర్.నందు టీం గెలుపొందడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ఆర్. రమేష్ నాయక్ అందజేశారు.మొదటి బహుమతిని గెలుచుకున్న జట్టుకు అలాగే రెండో బహుమతిని సాధించిన జట్టుకు కూడా ఆర్.రమేష్ నాయక్ స్వయంగా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంలో టీమ్ సభ్యులు, నిర్వాహకులు కలిసి ఆర్.రమేష్ నాయక్‌కి సన్మానం చేశారు.సన్మానం పట్ల స్పందించిన రమేష్ నాయక్, “గ్రామ క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తాను. నన్ను గౌరవించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగస్తులు కాట్రావత్ శివ నాయక్, ఎస్.రామదాసు నాయక్, కేతావత్ నరేందర్ నాయక్,ఎస్.శ్రీనివాస్ నాయక్, కేతావత్ రమేష్ రాథోడ్, యువ అడ్వకేట్ కాట్రావత్ రంజిత్ నాయక్, ఆంజనేయులు,రఘు నాయక్, అరుణ్,కాట్రావత్ మల్లేష్,జగన్ నాయక్,అఖిల్,చందర్,నందు,తిరుపతి,శ్రీకాంత్ రాజన్, కిరణ్, రామచందర్ నాయక్,శ్రీను,గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం బండిరాజుల శంకర్




చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్ ) వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్.ఎస్.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా సహసంఘచాలక్ బండిరాజుల శంకర్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంతంగి గ్రామంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే అక్కడ సేవలు అందించడానికి స్వయంసేవకులు ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం–ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్స్ రిటైర్డ్ ఉద్యోగి యంజాల యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చేస్తున్న సేవలు ఎంతో శ్లాఘనీయమని అన్నారు. కార్యక్రమానికి ముందు పంతంగి గ్రామ వీధుల్లో పథసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో బాతరాజు ఆగయ్య,చినుకని యువరాజు,వెలిజాల మహేశ్,దూడల బిక్షం,చినుకని మల్లేశం,శాగ చంద్రశేఖర్, బాతరాజు వెంకటేష్, భాస్కర్, లింగస్వామి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు వరంగల్ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రజాగొంతుక/ వరంగల్ /అక్టోబర్ /1 బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఓరుగల్లు శ్రీభద్రకాళీ దేవి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం ప్రాత:కాల సమయంలో మహిషాసుర మర్ధిని అలంకరణలో ఉన్న అమ్మవారిని ఎంపీ రవిచంద్ర దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎంపీ రవిచంద్రకు పూలమాల వేసి, కండువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు,అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# 6 న పెన్షన్ దారుల సభకు మంద కృష్ణ మాదిగ రాక

– చేయూత పెన్షన్ దారులందరు తరలిరావాలి– ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ జై కేసారం లో చేయూత పెన్షన్ దారుల సమావేశం. చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం లో చేయుత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మఖ్య అతిథిగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతు వికలాంగులకు రూ 6000 పెన్షన్లు పెంచాలని, వృద్దులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4వేలకు పెంచాలని అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చౌటుప్పల్ కు వస్తున్న సందర్భంగా అక్టోబర్ 6న చౌటుప్పల్ మండల కేంద్రం జరుగు పెన్షన్ దారుల సన్నాహక సభకు తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఏమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలోఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఏమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, తొలితరం నేత ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,ఏమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ, వివిచ్పిఎస్, చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులుమాదగోనిమారయ్య,అంతటిభిక్షపతి,కోరపూరి నర్సింహ్మా,మైలారం నర్సింహ్మా, మైలారంస్వప్న,మాదగోని లింగయ్య పలమాకుల సుజాత లు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు.

# బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బొంగోని సురేష్ గౌడ్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్దసరా పండుగ సందర్భంగా "బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్" సిద్దిపేట జిల్లా మరియు మద్దూరు దూల్మిట్ట మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో



దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని అన్నారు. విజయదశమి పేరుతో విజయానికి చిహ్నంగా దసరా పండుగను దేశవ్యాప్తంగా అందరూ జరుపుకుంటారని అన్నారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని వారు అన్నారు. నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు మండల ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని వారు దుర్గామాతను ప్రార్థించారు



# తెలంగాణ సాంస్కృతిని దేశానికి తెలియజేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రానికి చెందిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...కతార్, మాల్టా, లండన్ లో రంగుల పూలతో, తెలుగు పాటలతో, తెలంగాణ తల్లి ఆరాధనతో మెరిసిన బతుకమ్మ మహోత్సవాలు విజయవంతంగా సాంస్కృతిక యాత్రను పూర్తిచేసి తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,కోల శ్రీనివాస్, ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్ నగరంలోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని కలసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియ జేసారుఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ కతార్,మాల్ట,లండన్ లలో బతుకమ్మ చుట్టూ గానం చేసిన ప్రతి స్వరం, ప్రతి నృత్యం మన తెలంగాణ ఆత్మను కవితక్క ప్రపంచానికి పరిచయం చేసింది తెలంగాణ తల్లి తేజస్సును స్వదేశం,స్వరాష్ట్రలోనే కాకండా విదేశాలలో ఆవిష్కరించి తెలంగాణ ఆడబిడ్డల గణనీయమైన సంస్కృతిని ప్రంపంచాని తెలియజేసిన గణత కవితక్కదని పాండురంగా రెడ్డి అన్నారు .కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



# శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవ నగర సంకీర్తన

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల పురపాలికలోని హనుమాన్ నగర్ లో బుధవారం తెల్లవారుజామున శ్రీ భావన ఋషి కళానికేతన్, శ్రీ దుర్గా దీక్ష మాలధారులు నగర సంకీర్తన గావించారు. సమపనోత్సవములో చౌటుప్పల పుర మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్ మాట్లాడుతూ ఈ శక్తి సమూపార్జనా రాత్రి ఉత్సవాలలో ధార్మిక, ఆధ్యాత్మిక పరిమళాలను పరివ్యాప్తం చేయడం కోసం నగర సంకీర్తన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి హృదిలో, మదిలో ధర్మనిరతి పెంపొందించడానికి ఈ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు దోహదం చేయనని తెలిపారు.ఈ నగర సంకీర్తనములో శ్రీ భావన ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, ప్రచార కార్యదర్శి పూలజ వెంకటాచారి, సభ్యులు దార హరికుమార్, సీత తిరుమలేష్, గోశిక బాల నరసింహ మరియు గురుస్వామి గోశిక పురుషోత్తం , కర్నాటి శ్రీశైలం, పుష్కర రవీందర్, గుర్రం నరసింహ పిల్లలమర్రి యాదగిరి అందగట్ల ఆనంద్ గోషిక ధనుంజయ్య, గోషిక అంజయ్య హనుమాన్ కాలనీ వాసులు గుర్రం వెంకటేశం, భీమిడి మోహన్ రెడ్డి తడక నరసింహ కాసోజు మధు ఎల్లయ్య కాసోజు నరసింహాచారి ఓర్సు రాజు యోగి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారునికి

ఈసారైనా అవకాశం దక్కెనా ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజుకరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి కుమార్. విద్యార్థి దశ నుంచి. విప్లవ భావజాలం వైపు అడుగులు వేసిన వ్యక్తిఅదే సమయంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న పడుతున్న సమయంలో ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి ఆనాటి అధికార



తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన సమయంలో పోలీస్ వేధింపులను. కేసులను తట్టుకొనితెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి 2019. స్థానిక సంస్థల ఎన్నికలలో %u=ా% పార్టీ నుండి%గుజ% టికెట్ ఆశించి చివరి నిమిషంలో జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా టికెట్ కోల్పోయిన విషయం తెలిసినదే అలా ఆనాడు తెలంగాణ ఉద్యమకారునికి తీవ్ర అన్యాయం జరిగిన విషయం తెలిసినదే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమకారులకుసముచిత స్థానం కల్పిస్తున్న తరుణంలో 2024. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనివివిధ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు అలాగే అనేక దళిత సామాజిక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించినందుకు గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలసందర్భంగా పుల్లూరి కుమార్ నుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(దళిత రత్న అవార్డు)తోసత్కరించిందిస్థానిక సంస్థలఎన్నికలరిజర్వేషన్లలో భాగంగా కోరపల్లి గ్రామం %వీుజమహిళా అభ్యర్థి కావడంతో. తన సతీమణిని కోరపల్లిమరియు వెంకటేశ్వర పల్లె గ్రామ ప్రజలఆశీస్సులతో బరిలో దింపేందుకు పావులు కదుపుతున్నారు

## విజయదశమి సందర్భంగా తెలంగాణ ప్రజలకు

# శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి డాక్టర్ సెల్ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాజీవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ :- దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ"అసత్యంపై సత్యం విజయం సాధించిన పుణ్యక్షేత్రం అయిన విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, ఆనందం, ఆరోగ్యం నిండిపోవాలని కోరుకుంటున్నాను. ఈ పండుగ దుర్మార్గం, చెడు శక్తులపై ధర్మం



గెలిచిన సంకేతంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు సాగి, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నదే మా ఆకాంక్ష. దుర్గమ్మ తల్లీ కటాక్షం ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.టిపిసిసి డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ మరింతగా మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి వైద్యుడు, ఆరోగ్య సిబ్బంది కృషి అశేషం. ఈ పర్వదినం అందరికీ కొత్త ఉత్సాహం, శక్తి అందించాలి. సమాజంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి మరింతగా నెలకొని ప్రతి ఇంటిలో ఆనందం తులసితోటలా విరాజిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



తెలంగాణ బతుకమ్మ పండుగ సందర్భంగా పలు ప్రాంతాలు తిరిగాను.చింతమడక నుంచి లండన్ వరకుఆదరించి,ఆశీర్వదించారు.తెలంగాణ లో తెలంగాణ సోయి లేని ప్రభుత్వం ఉంది.తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి బతుకమ్మ లేకుండా చేశారు.తెలంగాణ ద్రోహి తెలంగాణ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.జై తెలంగాణ అనని సీఎం బతుకమ్మ నిమజ్జనంలో పాల్గొన్నారు.రికార్డ్ కోసం బతుకమ్మ చేశారు. రికార్డుల కోసం కాదు కదా?ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఈ పండుగను నిలబెట్టుకున్నారు.మేము ఎప్పుడు రికార్డుల కోసం పండుగ నిర్వహించ లేదు.ఉమ్మడి రాష్ట్రంలోనే కోటి బతుకమ్మలా జాతర చేశాం.బొడ్డెమ్మ ల నుంచి కోటి బతుకమ్మల వరకు 28 రోజుల పాటు చేశాం. రికార్డుల కోసం కాదు.తెలంగాణ సాధన కోసం మాత్రమే చేశాం.ఈ ప్రభుత్వం కూడా ఆ విధంగా నిర్వహించి ఉంటే బాగుండేది. బతుకమ్మకు బతుకమ్మ చీరలు ఇచ్చి ఉంటే బాగుండేది.మహిళలకు ఏదైనా మంచి జరిగేలా కార్యక్రమం చేయాల్సి ఉండే.గిన్నిస్ రికార్డ్ కోసం విచిత్ర వింత పోకడలకు పోవటం దురదృష్టకరం.మొదటి నుంచి తెలంగాణ సాంస్కృతిని కాపాడుకునేందుకు ఆరాట పడిన సంస్థ జాగృతి.కేవలం పదివేల మందితో ప్రభుత్వం నిర్వహించిన బతుకమ్మ పండుగ మహిళలను అవమానించినట్లే ఉంది.వచ్చే సంవత్సరం జాగృతి ఆధ్వర్యంలో లక్ష మందితో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తాం.గిన్నిస్ రికార్డ్ తో ఇది మహిళల పండుగ అని నిరూపిస్తాం.ప్రభుత్వం మళ్లీ చేస్తే ఆ మరుసటి సంవత్సరం దాన్ని మించి చేస్తాం.తెలంగాణ తల్లి బొమ్మ ఎవరు పెట్టారంటే తెలంగాణ ప్రజలు అని మత్రమే రావాలి. రేవంత్ రెడ్డి అని రావద్దు.బీసీ రిజర్వేషన్ల పోరాటంలో జాగృతి అగ్రభాగాన ఉంది.బీసీ కుల గణన జరిగినప్పుడే ఈ లెక్కలు తప్పు అని చెప్పాను.నిజంగా మీ లెక్కలు కరెక్ట్ అయితే గ్రామపంచాయితీల వారీగా లెక్కలు ఇవ్వాలని అడిగాను.భూసాని కమిటీ రిపోర్ట్ ను అసెంబ్లీ లో పెట్టండి అని అడిగాం.అదే విధంగా ఒక్కటి కాదు మూడు బిల్లులు పెట్టాలని కూడా డిమాండ్ చేశాం.లేదంటే ఎవరూ కోర్టుకు పోయిన అన్నింటికి ఇబ్బంది వస్తదని చెప్పాను.అది విని రెండు బిల్లులు పెట్టారు. విద్య, ఉద్యోగాల బిల్లులకు ఎలాంటి ఇబ్బంది లేదు. రాజకీయపరమైన రిజర్వేషన్ బిల్లు మీద మాత్రం సమస్యలు వస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం జీవో ఇచ్చింది. ఆ తర్వాత మరుసటి రోజే కోర్టులో కేసులు వేయించారు. కేసులు వేసిన వ్యక్తులు రేవంత్ రెడ్డి దగ్గర వ్యక్తులని చాలా మంది చెబుతున్నారు.మొత్తం ఇంటర్ నెట్ అంత కోడై కూస్తోంది. వీళ్లేమో ఇలా కేసులు వేస్తారు.ఇక రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ వాళ్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తారు.ఈటల రాజేందర్ ఎన్నికలకు వెళ్లవద్దు, డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దు అని అంటారు. ఎన్నికల రిజల్ట్స్ వచ్చిన తర్వాత కూడా మేము క్యాన్సిల్ చేయిస్తామని అంటారు.ఈటల, బీజేపీ పార్టీ వాళ్లు కోర్టులా, జడ్జిలా అని అడుగుతున్నా.బిల్లు, రిజర్వేషన్లు ఇవ్వాల్సిన వాళ్లే కోర్టులో వెళ్లి క్యాన్సల్ చేయిస్తరంట.ఇవి ఎంత ద్రోహపూరిత, మోసపూరిత మాటలు. బీసీల పట్ల ఈటల, బీజేపీ వైఖరి ఇదేనా అని అడుగుతున్నా.మీ అధ్యక్షుడు జీవోను స్వాగతిస్తున్నా అంటాడు. ఈటల మాత్రం వేరేగా మాట్లాడుతారు.అసలు ఒక ఉద్యమకారుడిగా పేరున్న ఈటల ఇలా మాట్లాడవచ్చా?బీసీ బిడ్డ అయిన మీరు అలా మాట్లాడతారా తక్షణమే మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ జీవో ఇచ్చి వాళ్లే కేసులు వేస్తారు. రిజర్వేషన్లు అమలు చేయించాల్సిన వాళ్లు కోర్టుకు పోతామంటారా?ఇదేం కుట్ర, ఇదేం మోసం అని అడుగుతున్నా.కేంద్రంలో అధికారంలో ఉన్న మీరు కోర్టులకు జడ్జిలకు ఆర్డర్లు ఎలా ఇస్తారు. వీళ్ల మోసాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు గుర్తించాలని నేను కోరుతున్నా.ఉద్యమాల నుంచి వచ్చిన ఈటల ఇలా మాట్లాడటం ఏంటి?కోర్టుకు వెళ్తాం, ఎన్నికలు క్యాన్సల్ చేయిస్తామని ఎలా చెబుతారు?ఓబీసీ ల కోసం మేము వీధుల్లో చేస్తున్న పోరాటం మీకు జోక్ లా కనిపిస్తోందా గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లుపై మాట్లాడరాదా?ఇక్కడున్న ఎనిమిది మంది ఎంపీలు వెళ్లి మోడీ కాళ్లు పట్టుకోని రిజర్వేషన్లు తెప్పించండి.అది అడగటం చేతకాదు. కానీ ఎన్నికలకు వెళ్లవద్దని బీసీ బిడ్డలను కన్ ఫ్యూజ్ చేస్తున్నారు. బీసీలు గెలవటం బీజేపీకి ఇష్టం లేదా? ఎంత అన్యాయం ఇది.ఓ వైపు కాంగ్రెస్ రిజర్వేషన్ల పేరుతో ఏ విధంగా రిజర్వేషన్లు అలాట్ చేసిందో చూడండి.కామారెడ్డి జిల్లా అంకోల్ గ్రామ పంచాయితీ ఎస్టీ రిజర్వేషన్ చేశారు.కానీ ఆ ఊరిలో ఒక్క ఎస్టీ ఓటరు లేడు. పెద్దకొడప్గల్ మండలం ధావుని తండాలో ఒక్క ఎస్సీ లేడు. కానీ ఎస్సీకి రిజర్వ్ చేశారు.మాచారెడ్డి మండల వడ్డరగూడెం తండా లో ఎస్టీలు లేరు. ఎస్టీకి రిజర్వ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మరోను పల్లి లో ఎస్టీ రిజర్వేషన్ చేశారు. గతంలోనూ అక్కడ ఎస్టీ లు లేక సర్పంచ్ ఎన్నికలు జరగలేదు. మరి ఈసారైనా మార్చాల్సిన అవసరమున్నప్పటికీ మార్చలేదు.అంటే ఈ ప్రభుత్వం తీరు ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లిలో ఎస్టీ ఓట్లు రెండు ఉన్నాయి. కానీ మూడు ఎస్టీ రిజర్వేషన్లు ఇచ్చారు.ఇదేం కుట్ర, ఇదేం పద్దతి? ప్రభుత్వం చెప్పాలి?అందుకే గ్రామ పంచాయితీల వారీగీ జనాభా వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఏ గ్రామంలో ఎవరి జనాభా ఎక్కువ ఉంటే వారికి అవకాశాలు వస్తాయి.ఇంత సింపుల్ విషయాన్ని కాంప్లికేట్ చేసి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్, బీజేపీ లు ఏం బాగుపడతాయి?దయచేసి తెలంగాణ ప్రజలు వీళ్ల మోసాలను గ్రహించాలని కోరుతున్నా.డేటా బయట పెడితే రిజర్వేషన్లలో ఎంత పారదర్శకత ఉందో తెలుస్తుంది.ఎస్సీ వర్గీకరణ సమస్య ను కూడా పూర్తి చేశామని రేవంత రెడ్డి చెప్పారు.వర్గీకరణ కు సంబంధించి రిజర్వేషన్లలో ఎందుకు చూపించలేదు.అన్ని ఎస్సీ అని పెట్టారు. అసలు ఇందులో వర్గీకరణ ప్రకారం ఎలా ఇస్తారో చెప్పలేదు. మీరు ఇలా చేస్తే 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం ఎందుకు?గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి కదా?బిల్లు పాస్ కానీ బీసీలకు రిజర్వేషన్లు అంటూ మోసం చేస్తున్నారు.పాసైన ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మాత్రం రిజర్వేషన్లు ఇవ్వరు.ఇలాంటప్పుడు న్యాయం జరుగుతుందా ఎన్నికల్లో ముందుకు వెళ్లటం ఎలా?గ్రామ పంచాయితీల వారీగా మీ కులగణనను బయట పెట్టండి అని మేము డిమాండ్ చేస్తున్నాం.దాన్ని బట్టి రిజర్వేషన్లను పారదర్శకంగా కేటాయించవచ్చు.ఇవ్వాళ బీజేపీ మీద బాధ్యత ఉంది. బీసీ బిల్లు పాస్ చేస్తారో లేదో చెప్పాలి.అదే విధంగా ఈటల బీసీలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి.బీసీ బిడ్డగా బీజేపీ లో బీసీల కోసం ఈటల కొట్లాడాలి.అంతేకానీ బీసీలనే కన్ ఫ్యూజ్ చేసే విధంగా మాట్లాడవద్దు.మీ మీద ఉన్న గౌరవాన్ని తగ్గించుకోవద్దు. దీని మీద మీరు స్పష్టత ఇవ్వాలి.తప్పుల తడకగా ఉన్న రిజర్వేషన్ల మీద ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదు.బీజేపీ మీద ఒత్తిడి తెచ్చి బిల్లు పాస్ అయిన తర్వాతే ఎన్నికలకు వెళ్లొచ్చు కదా?ఈ రిజర్వేషన్ల పట్టిక చూస్తుంటే ఇందులో కాంగ్రెస్ కుట్ర ఉన్నది.వాళ్లకు ఎక్కడ ఏ కమ్యూనిటీ అనుకూలంగా ఉంటే అట్ల ఇచ్చుకున్నారు.మీరు డేటా బయట పెట్టి ఉంటే ఈ ఆరోపణలు చేయాల్సిన అవసరం మాకు ఉండదు.8వ తారీఖు కోర్టు తీర్పు తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం.బీసీ బిడ్డలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోం.బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వస్తే...ఆ తర్వాత చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతాం.రెండేళ్ల పాటు కాళేశ్వరం రిపేర్ చేయకుండా రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం ఎండబెట్టింది.ఆ ఉసురు ఊరుకే పోదు. కచ్చితంగా కాంగ్రెస్ కు తగులుతుంది.నీళ్లు, యూరియా ఇవ్వకుండా రైతులను ఈ ప్రభుత్వం రాచిరంపాన పెడుతోంది. కాళేశ్వరం రిపేర్ విషయంలో పాలిటిక్స్ వద్దని కోరుతున్నా.

## మద్దూరు మండల ప్రజలకు (దసరా:దీపావళి) శుభాకాంక్షలు.

### బిజేపి మండల నాయకుడు మేక సుధర్మ



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్:: హిందు బందువులు ఎంతో ఘనంగా జరుపుకునే పండగల్లో విజయదశమి పండుగ ఒకటని, “మద్దూరు మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మేక సుధర్మ” అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజయ దశమి పండుగను దేవీ నవరాత్రులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, నవరాత్రుల్లో భాగంగా చివరి రోజున విజయదశమి పండుగ జరుపుకుంటారని, అసత్యం పై సత్యం సాధించిన విజయాన్నివేడుక చేసుకునే సమయమే ఈ దసరా అని అన్నారు, మీలోని మంచితనం చెడుపైవిజయం సాధించాలని దుర్గామాతను కోరుకుంటున్నానని, వారుమద్దూరు మండల ప్రజలకు విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.

తెలిపిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 1: మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శివంపేట మండల ప్రజలకు అక్కా చెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, అధికారులకు, అనధికారులకు విజయదశమి పండుగ పర్వదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసి నవనిర్మాణ సేవ అధ్యక్షులు కుంజ మహేష్




ఏజెన్సీ ప్రాంతంలో లంబాడీలకు ఇల్లు ఎలా కేటాయిస్తారు వెంకటాపురం అక్టోబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసీలు బహిరంగ సభ పెట్టుకుని దానిలో భాగంగా మాట్లాడుతూ లంబాడీలు ఎస్టీలు కాదని, షెడ్యూల్ ఏరియాలో వలస వచ్చిన లంబాడి లకు ఇల్లు కేటాయించడం సరికాదని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ ప్రశ్నించారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో కుంజ మహేష్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. “అర్హత ఉన్న ఆదివాసీలకు ఇల్లు కేటాయించకుండా, వలస గిరిజనేతరులు, లంబాడీలకు పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం రాజ్యాంగ వ్యతిరేకమని, ఇది ఆదివాసీల హక్కులకు భంగం కలిగిస్తున్నదన్నారు. లంబాడీలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 సవరణ లేకుండా 149 ఓ.ఓ. ఆధారంగా ఎస్టీ హోదా పొందినట్టు ప్రకటించడం, ఆ మైనార్టీ వర్గాలకు అదనపు హక్కులు ఇవ్వడం.అసలైన షెడ్యూల్ ఏరియా వాసుల హక్కులను హరించడమన్నారు. మండలం లోని బీసీ మర్రి గూడెం ప్రాంతంలో కొందరు లంబాడీలు ఇల్లు, భూములు కొనుగోలు చేసారని, మైదాన ప్రాంతానికి చెందిన లంబాడీలకు సమానమైన హక్కులు ఉండకపోవడం వల్ల పరిస్థితి ఇబ్బందికరమైందని ఆయన పేర్కొన్నారు. కుంజ మహేష్ మండల పరిషత్ అధికారి లంబాడి మహిళల పేరుతో కేటాయించిన ప్రోసీడింగ్స్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, గిరిజన ఉప ప్రణాళిక నిధులతో వలస గిరిజనేతరులకు, లంబాడిలకు ఇల్లు కేటాయించడం రాజకీయ ప్రయోజనాలకోసం జరుగుతున్న చర్యగా, స్థానిక ఎన్నికలకు తారాసరూపంగా ఉపయోగపడుతున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెసా చట్టం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఓటు కోసం ఆదివాసీలను ప్రలోభపెట్టడం లేదా బలవంతం చేయడం జరగకూడదని, ఇలాంటి చర్యలు ఎట్రాసిటీ కేసులకు దారి తీస్తాయని హెచ్చరించారు.

## మల్లాపూర్ డివిజన్ ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు. నెమలి అనిల్‌కుమార్



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ డివిజన్ ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ చెడు పై విజయం సాధించడం దానికి గుర్తుగా మనం విజయదశమి జరుపుకుంటాం అలాగే ప్రతి ఒక్కరి జీవితంలో వారి అనుకున్న విధంగా విజయం సాధించి వారు కోరుకున్న జీవితం పొందే విధంగా అమ్మవారి కృప కటాక్షాలు మీకు మీ కుటుంబానికి అందించాలని ప్రజలంత సుఖశాంతాలతో సిరి సంపదలతో తులతూగాలని ఆ దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళ మీకు ఉండాలని అన్నిట్లో మీకు శుభం కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు

## ఎంబీబీఎస్, పీజీలో ప్రతిభ కనబరచిన పంది మనోజ్ఞ రెడ్డి




గవర్నమెంట్ కోటాలో ఎంబీబీఎస్ సీటు కైవసం తొమ్మిది రేకుల మాజీ ఉపసర్పంచ్ పంది రామ్ రెడ్డి దంపతుల కూతురికి ఘన సన్మానం ప్రజా గొంతుక.కేశంపేట.: కష్టపడి చదివి డాక్టరుగా పేదవారికి ఆపన్నహస్తం అందించాలని చిన్ననాటి నుంచే సంకల్పించుకున్న పంది మనోజ్ఞ రెడ్డి, ఎట్టకేలకు తన కలను నిజం చేసుకుంది. ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో ప్రతిభ కనబరచి గవర్నమెంట్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పంది రామ్ రెడ్డి %-% శ్రీదేవి దంపతుల కుమార్తె పంది మనోజ్ఞ రెడ్డి అత్యధిక మార్కులు సాధించి, వైద్య విద్యలో విశేష ప్రతిభ కనబరచింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు మనోజ్ఞను ఘనంగా సన్మానించారు. “డాక్టర్ వృత్తిలో పేద ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలి” అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

# కార్మికుల బ్రతుకులతో ఆటలాడుతున్న కమిషనర్ సుమన్ రావు





రికార్డులు తారుమారు చేసి కార్మికుల తొలగింపుకే ప్రయత్నం తక్షణమే తప్పు లిస్టు వెనక్కి తీసుకోవాలంటూ సీఐటీయూ డిమాండ్ మన సాక్షి గొంతుక.శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్, అటెండర్లు, వాటర్‌మెన్లు, ఎలక్ట్రిషన్లు, సూపర్వైజర్లు, డ్రైవర్లు, స్వీపర్లు, కామాటి తదితర కార్మికుల బ్రతుకులతో కమిషనర్ సుమన్ రావు ఆడుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా సీఐటీయూ శంషాబాద్ మున్సిపాలిటీ సంఘం అధ్యక్షులు జగ్గల సామెల్ మాట్లాడుతూ కమిషనర్ సుమన్ రావు కావాలనే రికార్డులు తారుమారు చేసి కార్మికుల ఉద్యోగాలను సవాలు చేస్తున్నాడు. 1998, 2001 నుంచే పనిచేస్తున్న కార్మికులను మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు చేరారని తప్పుడు రికార్డులు పంపించడం జరిగింది. ఇది స్పష్టంగా కార్మికుల బ్రతుకులతో ఆటలాడటమే" అని మండిపడ్డారు.ఆపరేటర్ చందు, మేనేజర్ శ్రావణి మాధ్యమంగా ఈ తప్పుడు లిస్టు తయారు చేసి పై అధికారులకు పంపించారని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. వెంటనే ఈ లిస్టును వెనక్కి తీసుకొని, అసలు రికార్డు ప్రకారం వివరాలు సవరించి పంపించాలని డిమాండ్ చేశారు. రికార్డు తారుమారు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు."మూడురోజులలోగా సమస్య పరిష్కరించకపోతే పని బందీకి దిగుతాం, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని జగ్గల సామెల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా నాయకులు డి. నాగేష్, జయేందర్, కమిటీ సభ్యులు దశరథ, సత్తయ్య, ఎస్. రవి ఎలక్ట్రిషన్ ఎం. రాజు వాటర్ మెన్ డి. యాదగిరి పి. సంజీవ దశరథ్ అక్షిత్ ఎం. ప్రవీణ్ శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు

# గాగిల్లాపుర్ గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01: మద్దూరు న్యూస్:: దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటామని, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్ అన్నారు.దేశ వ్యాప్తంగా హిందువులు అందరూ ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని, ఈ సందర్భంగా దుర్గమ్మవారి చల్లని చూపులు అందరిపై ఉండాలని కోరుకుంటూ, వారు గాగిల్లాపుర్ గ్రామ ప్రజలకు మరియు బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ, దసరా మరియు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దుర్గా మాత అమ్మవారి దీవెనలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

# లింగందన గ్రామంలో సందడి చేసిన సద్దుల బతుకమ్మ

తంగేడు, తుమ్మి పువ్వులతో ఆడపడుచుల అల్లరి రాజమోని కుటుంబంలో బొడ్డెమ్మ అలంకరణ షాద్ నగర్ ప్రజా గొంతుక : కేశంపేట మండలం లింగందన గ్రామం బుధవారం బతుకమ్మ పండుగ వాతావరణంతో కళకళలాడింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచులు తంగేడు, తుమ్మి, పునుపు పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించి గ్రామ చౌరస్తాలో గుమిగూడారు.ప్రత్యేకంగా కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ ఇంటిలో మహిళలు తంగేడు, తుమ్మి పువ్వులతో బొడ్డెమ్మను తయారు చేసి పూజలు నిర్వహించారు. పంట పొలాల్లో దొరికే సహజ పూలతో బతుకమ్మ తయారు చేయడం ఆడపడుచులకు విశేష ఉత్సాహాన్నిచ్చింది.సద్దుల బతుకమ్మ రోజున బొడ్డెమ్మను తయారు చేసి, ఊరంతా కలిసి బతుకమ్మ ఆడటం తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని మహిళలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మ. పూలతో చేసే ఈ ఆరాధనలో మహిళల భాగస్వామ్యం సమాజానికి స్ఫూర్తి" అని అభిప్రాయపడ్డారు.




# హాలియా మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

యం రామదుర్గారెడ్డి...కమిషనర్ పురపాలక సంఘం హాలియా ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: అక్టోబర్:01హాలియా మున్సిపాలిటీ ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ప్రతి ఏటా నిర్వహించబడే దసరా పండుగ సందర్భంగా భక్తుల సౌలభ్యం కొరకు హాలియా మున్సిపాలిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా జమ్మి చెట్టు దర్శనం కోసం రెండు ప్రదేశాలలో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేయబడ్డాయి.జమ్మి చెట్టు దర్శనం కోసం ఏర్పాట్లు చేసిన ప్రదేశాలు: 1. అనుముల గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి దగ్గర2. హాలియాలోని ఆదిత్య హాస్పిటల్ దగ్గరభక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకోగలిగే విధంగా మున్సిపాలిటీ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శుభ్రత, త్రాగునీరు, విద్యుత్ వెలుగులు, పార్కింగ్ సదుపాయాలు వంటి ఏర్పాట్లను మున్సిపాలిటీ చేయడం జరిగింది.హాలియా మున్సిపాలిటీ ప్రజలందరూ ఈ దసరా పండుగను ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, జమ్మి చెట్టు దర్శనం చేసుకొని సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.









# నిరుద్యోగులపై కవిత.

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 ( ప్రజా గొంతుక) చదువుని నమ్ముకున్న ప్రతి నిరుద్యోగి... దేశానికి జ్ఞానం పెంపొందించే బాటసారులు , చదువుకున్న ప్రతి నిరుద్యోగి చదువుల తల్లిసరస్వతి కటాక్షం ఉన్న. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పాలకులకు లేకపాయ ... మా ఆశలు అడియాసలు ఆయ చెమటోడ్చి చదివిన మా చదువు లు నమ్ముకున్న మా తల్లి దండ్రులు ఆశలు సముద్రంలో... అలలు లాగా .. ఎగసిపడుతునే ఉన్నాయి.. నీటి అలల అందాలగా... మాచదువుల తల్లి మా చదువులను చూసి పులకించిన .. దేశాన్ని ఏలే పరిపాలకులకు లేక పాయ విజ్ఞాన%శీ% నింపే సరస్వతి.. చదువుల తల్లి సరస్వతి యొక్క ఆవశ్యకత బుద్ధిహీనులైన పాలకులు ఎందుకు ఉంటుంది తల్లి కడుపులో ఉండంగనే మొలకెత్తితే ప్రతి అక్షరం రాశులుగా విరబోసి... దేశానికి విద్యను అందించే కొంగు బంగారమై న విద్య... ఉపాధ్యాయుల చేతనే సాధ్యం... కవిత రచన :బంట్రోతు రామాంజనేయులు ఎంఏ, ఎంఏ,బిఎడ్,

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు



పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగిందని తెలియజేశారు.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు.



# సేవ దృక్పథంతో స్పందించే మనసుకి ప్రతి రోజు పండుగే

అమీర్అలి ఫౌండేషన్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్ హాలియా: అక్టోబర్:01 హలియా పట్టణంలోని రెండు కుటుంబాలకి దసరా పండుగ పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గౌస్ బాబ బియ్యం యూసుఫ్ కూరగాయలు జానిపాష కిరాణం సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం రమణయ్య మాట్లాడుతూ అమీర్అలి ఫౌండేషన్ తరుపున రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకూ రంజాన్ కిట్ అందించటం దసరా సందర్భంగా నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు అందించటం జరుగుతుంది ప్రతి ఒక్కరు సేవా స్ఫూర్తి తో ముందుకు రావలని కొరారు ఉపాధ్యాయులు ఏడుకొండలు గారు మాట్లాడుతూ మనం పండుగ చేసుకునే సందర్భంలో మన చుట్టూ పక్కల ఉన్న నిరుపేద కుటుంబాలకు చిరు సహాయం చేద్దాం కులమతాల అతీతంగా మనం చేసే నిస్వార్థ సేవకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు అమీర్అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలి గారు మాట్లాడుతూ నేను అని అగిపోకుండా మనం అని ముందుకు వచ్చి ఈరోజు రేండు కుటుంబాలకి చిరు సహాయం అందించిన మిత్రులకి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో లీంగారేడ్డి గౌస్ బాబ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





శరన్నవరాత్రుల్లో భాగంగా తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతూ..
అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన అలంపూర్ శ్రీ జోగులాంబ సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి వారిని భాజపా రాష్ట్ర కార్యదర్శి శ్రీ భరత్ ప్రసాద్ గారితో కలిసి దర్శించుకున్నాము.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1( ప్రజా గొంతుక ):

## దుర్గామాత మండపంవద్దఅన్నదానం



మనోహరాబాద్ 01 అక్టోబర్(ప్రజా గొంతుక) దుర్గామాత నవరాత్రుల సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ లో ఉత్సవ కమిటి అధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా దుర్గామాత విగ్రహానికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా పూజలు నిర్వహిస్తున్నామని,తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నట్లు నిర్వాహకుడు ఈరక్క గోపాల్ తెలిపాడు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.




## నాగార్జున సాగర్ నియోజక వర్గం
### ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: అక్టోబర్:01 :హాలియా నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజలందరికీ మిత్రులకి శ్రేయోభిలాషులకీ వ్యాపారస్తులకు టైమ్ స్కూల్ మరియు,యం యన్ ఆర్ ఫౌండేషన్ తరపున మంద నరేందర్ రెడ్డి ,పేరు పేరున విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు



## కోరపల్లి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్లశ్రీనివాస్‌యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారని శ్రీనివాస్ యాదవ్ అన్నారు చెడు ఎంత దుర్మార్గమైనదైన ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచిదే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ శాంతులతో సిరి సంపదలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని అన్నింట విజయాలు సాధించాలని కోరుకున్నట్టు తెలియజేశారు

## రావిరాల పెద్దచెరువును సందర్శించిన... పాశం.నరసింహారావు

సూరంగుట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయం రహదారి బంద్ రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహ రావు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల పెద్ద చెరువును సందర్శించిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు...



అనంతరం పాశం నరసింహారావు మాట్లాడుతూ... రావిరాల గ్రామంలో పెద్ద చెరువు అలుగు వెళ్లడంతో.. అలుగు నుండి బయటికి వచ్చే సమయంలో చెత్త ఉండడంతో.. చాలా ఇబ్బందులకు.. గురవుతున్నారని తెలియజేశారు సూరంగుట ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే దారి పూర్తిగా బందు చేయడం జరిగిందని. నా వంతు సహాయంగా.. మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ దృష్టికి తీసుకెళ్తానని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావు తెలియజేశారు ముఖ్య నాయకులు చెరువుని సందర్శించడం జరిగింది.. పాండురంగారెడ్డి, గోనెమోని బాలరాజ్, గుంటి వెంకటేష్, గడ్డం బాలేష్, గడ్డం యాదయ్య, పాశం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, కార్యకర్తలు చెరువుని సందర్శించడం జరిగింది




## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ అక్టోబర్ 01 : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన గుండాల మోహన్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్ భూమీ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన గుండాల మోహన్ అకాల మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గాడ్గే, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి, మాజీ సర్పంచి మాదాసి సాంబయ్య,ధర్మ సమద్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి జగన్ రాజ్, మాదాసి కట్టమల్లు,మాదాసి సారంగం,మాదాసి చిన్న సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి!!
## దసరా.దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నిమ్మ నిఖిల్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్:: విజయానికి ప్రతీక అయిన విజయదశమి పండుగను మద్దూరు మండల ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని, మాజీ మంత్రివర్యులు నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి కోరారు. వారు మాట్లాడుతూ, విజయదశమి వేడుకలను ఐక్యమత్యంతో జరుపుకొని మతసామరస్యం చాటాలన్నారు. మండలంలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో మండలం ఆదర్శంగా నిలవాలని దుర్గాదేవి అమ్మవారిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ధర్మానికి ప్రతీకగా, విజయాన్ని అందించే విజయదశమిగా దేశవ్యాప్తంగా దసరా జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాదేవి ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

తెలంగాణ బిజెపి గిరిజన మహిళా మోర్చా కన్వీనర్..... బానోత్ జ్యోతి నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: అక్టోబర్:01 :హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మిత్రులకి శ్రేయోభిలాషులకీ వ్యాపారస్తులకు,బిజెపి పార్టీ నాయకులకు తెలంగాణ బిజెపి గిరిజన మహిళా మోర్చా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ తరపున ,పేరు పేరున విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు




## దసరా శుభాకాంక్షలు తెలిపిన వరకాంతం జంగారెడ్డి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) దసరా పర్వదినం సందర్భంగా చౌటుప్పల్ మండల ప్రజలకు మరియు దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలకు హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ ఆదిమహావిష్ణు దేవాలయ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం.జంగారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసత్యంపై సత్యం విజయం సాధించిన పుణ్యక్షేత్రం అయిన విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, ఆనందం,ఆరోగ్యం నిండిపోవాలని కోరారు.ఈ పండుగ దుర్మార్గం,చెడు శక్తులపై ధర్మం గెలిచిన సంకేతంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు సాగి,ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,దుర్గమ్మ తల్లీ కటాక్షం ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని అన్నారు.ఈ పర్వదినం అందరికీ కొత్త ఉత్సాహం,శక్తి అందించాలని సమాజంలో శాంతి,ఐక్యత,అభివృద్ధి మరింతగా నెలకొని ప్రతి ఇంటిలో ఆనందం తులసితోటలా విరాజిల్లాలని కోరారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకకొని మండల,గ్రామ ప్రజలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామ పంచాయతీ సిబ్బందికి చీరల పంపిణి....

మనోహరాబాద్ 01అక్టోబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామ పారిశుధ్య మహిళ కార్మికులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆచ్చగౌని ప్రభాకర్ గౌడ్ దంపతులు చీరలను పంపిణి చేసారు.దసరా సందర్భంగా బుధవారం నాడు వారి నివాసంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళ కార్మికులను సాదరంగా ఆహ్వానించి వారికి చీరలను అందజేశారు.తమకున్నదాంట్లో ఇతరులకు సేవ చేసే అవకాశం రావడం చాల సంతోషంగా ఉన్నదని వారు తెలిపారు.పండుగ సందర్భంగా కొత్త బట్టలు అందుకున్న పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ,తమ పట్ల చూపిన గౌరవానికి దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

ప్రజా గొంతుక అక్టోబర్ 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేయడం జరిగింది.సోడే జోగారావు తండ్రి దేవయ్య,26 సంవత్సరాలు,వృత్తి వ్యవసాయం,అశ్వరావుపేట మండలం బండారి గూడెం గ్రామనికి చెందిన సోడే జోగారావు తండ్రి దేవయ్య, వయస్సు 26 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం,సోడే జోగారావు కు గత 5 సంవత్సరాల క్రితం ఆక్సిడెంట్ అయినప్పటి నుండి మతిస్థిమితం సరిగా ఉండటం లేదు అని ఈ క్రమంలో నాటు మందుకోసం ములకలపల్లి మండల పరిధిలో రాజాపురం గ్రామంలో నివసించే వాళ్ళ బంధువులు కారం బాబు వాళ్ళ ఇంటికి వచ్చారు.సెప్టెంబర్ నెల చివరివారం న 27 తేదీన ఉదయం 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు అప్పటినుండి ఆచూకీ గురించి వెతికిన ఎటువంటి ఆచూకీ దొరకకపోవడంతో బుధవారం బుధవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో అతని తండ్రి సోడియం దేవయ్య కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఇట్టి విషయంపై స్థానిక ఎస్సై మధు ప్రసాద్.కేసు నమోదు చేయడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

# వృత్తి దారుల యూనియన్ వి.వి. యు...



.జీ.నరసింహులు జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో స్థానిక వాల్మీకి భవనము నందు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ టీ వి వి యు మరియు తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ గ్రామీణ మల్టీ పర్పస్ వర్కర్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుండి 16వ తేదీ వరకు పలు చైత న్య కార్యక్రమాలకు సంబంధించిన 16 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టగాళ్ల వెంకటయ్య , రాష్ట్ర మహిళా కార్యదర్శి డి. వెంకటేశ్వ రమ్మ , గద్వాల జిల్లా కార్యదర్శిలు గ నర్సింహులు, టి.పద్మ వివిధ ప్రతినిధులు ఈశ్వరమ్మ, శ్రీనివా సులు ,సంజీవ్ కుమార్,రాములు,వినోద,కవితలు పాల్గొన్నారు కార్యక్రమంలోతెలంగాణ గ్రామ పంచాయతి మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.నాగన్న పాల్గొన్నారు......నేషనల్ అలైన్స్ ఆఫ్ అగ్రికల్చర్ అలైడ్ వర్కర్స్ యూనియన్ - %చీూూాఔఖ% జాతీయ స్థాయి పిలుపు మేరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక , తమిళనా డు మరియు పాండిచ్చేరి ఐదు రాష్ట్రాల్లో అక్టోబర్ 1వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆయన రాష్ట్రంలో రాష్ట్రస్థాయి యూనియన్ల ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికుల తో కలిసి గ్రామాలలో పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యలను గుర్తించి అక్టోబర్ 16వ తేదీన ఆయా దేశాలు జరుపుకునే ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని %చీూూాఔఖ% ప్రపంచ ఆకలి దినంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేస్తుంది ఎందుకు అంటే... గ్రామాల్లో చేతినిండా పని ఉండదు చేసిన పనికి కనీస మరియు సమాన వేతనాలు ఉండవు ఉపాధి హామీలు డిలీట్ఉపాధి హామీలు డిలే పేమెంట్లు అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన సామాజిక భద్రత లేకపోవడం మరియు మరియు స్వాతంత్ర 79 వ స్వాతంత్ర భారతదేశంలో దళితులు మహిళలు పిల్లలు మరియు పేద వర్గాలపై దాడులు జరుపుకునే ఉన్నాయి మరో ప్రక్కన వాతావరణం లో వచ్చే మార్పుల వల్ల వ్యవసాయ కూలీలు నెలలు తరబడి పనులు కోల్పోతున్నారు గత్యంతరం లేని పరిస్థితుల్లోవలస పారినపడి గుంపు మేస్త్రి ల చేతుల్లో నిర్బంధం కార్మికులుగా పనిచేస్తున్న వైనం నేటికి ఉన్నది ఇట్లాంటి ఇట్లాంటి పరిస్థితులలో ప్రపంచ ఆహార దినాన్ని వ్యతిరేకిస్తూ " పలు నిరసన కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా అందజేయడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లాలో 16 రోజుల రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి గద్వాల జిల్లా లోని వివిధ మండలాల నుండి వ్యవసాయ కూలీలు అసంఘటితరంగా కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉదయము 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు జరిగినది.



# శ్రీమహిషాసురమర్దినీదేవి అలంకరణతో

దర్శనమిచ్చిన,గాయత్రిఅమ్మవారు..ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవాలయంలోఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళసోదరీమణులువిశ్వావసునామసంవత్సర దేవీ శరన్నవరాత్రిఉత్సవాలలోభాగంగా(పదవ)రోజుఅమ్మవారినీవిశేషఅలంకరణతో శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా,ఘనంగాఅలంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు.ఆర్యవైశ్యసోదరీమణులుపెద్దఎత్తునశ్రీవాసవిఅమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.పూజారులునవీనస్వామి,లక్ష్మణస్వామిచేతులమీదుగాశ్రీవాసవిమాతానుఘనంగాఅలంకరించడం జరిగింది.పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాదఅల్పాహారంవితరణలుచేసిఅనంతరం,అన్నదానకార్యక్రమాన్ని,ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటా.. ఊటు మహేందర్

నిరుపేద కుటుంబానికి 50 బస్తాల సిమెంట్.. బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ముచ్చర్ల గ్రామంలో... బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ...ముచ్చర్ల గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను. ఊటు మహేందర్ ముచ్చర్ల గ్రామస్తుడు నిరుపేద కమ్మరి వెంకటేష్ , ఊటు మహేందర్ నీ కలిసి తన ఆర్థిక సమస్యను తెలియజేశారు.సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ 20,000 వేల రూపాయాలతో ఇప్పించారు. ప్రస్తుతం నడుస్తున్న ఇంటి నిర్మాణానికి మరియు కొన్ని రోజుల్లో వేసె ఇంటి స్లాబ్ కి సహాయం చేశారు. ఈ సందర్భంగా ఊటు మహేందర్ మాట్లాడుతూ ముచ్చర్ల (ఉట్లపల్లి) గ్రామపంచాయతీ ప్రజలకు యువతకు విద్యార్థులకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు ఏ అవసరం వచ్చిన తాను ముందుంటానని 16 సంవత్సరాలుగా ముచ్చర్లగ్రామ పంచాయతీకి గ్రామంలో దేవాలయాలు పాఠశాలలు పేద ప్రజలకు కావలసిన ఆర్థికమైన విషయాలు మరియు అనేక పనులు తన వంతు కృషి చేస్తున్నా అని ఏ అవసరం ఎవరికి వచ్చినా తన ముందుంటానని ముచ్చర్ల గ్రామపంచాయతీ అభివృద్ధి తను ఆశయమని తెలియజేశారు... ఊటు మహేందర్ బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్




# జాతీయస్థాయి క్రికెట్ కబడ్డీ పోటీలలో

తెలంగాణ రాష్ట్ర జట్ల విజయకేతనాలు. హైదరాబాద్ 1 ప్రజా గొంతుక డెస్క్ గోల్డ్ మెడల్ సాధించిన వాసవి కాలేజ్ క్రీడాకారులు యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలోనే నాగపూర్ లో 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగినజరిగిన జాతీయస్థాయి క్రికెట్ మరియు కబడ్డీ అండర్ 17 జరిగిన క్రికెట్ మరియు కబడ్డీ ఆటలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాసవి కళాశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచారు కబడ్డీ పోటీల్లో రాజస్థాన్ టీం పై తెలంగాణ రాష్ట్రం ఏడు పాయింట్ల తేటతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించారు అలాగే క్రికెట్ పోటీల్లో మహారాష్ట్ర టీం పై రన్నర్ గెలిచి వెండి మెడల్ సాధించారు రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం కు చెందిన వాసవి కళాశాల విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రదర్శనను ఇచ్చినందుకు వాసవి విద్యాసంస్థల చైర్మన్ మాదారం రమేష్ శేఖర్ విద్యార్థులను మరియు యూత్ శేఖర్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ..జనరల్ సెక్రెటరీ ఎం. డి. రహమత్ సార్ ని అభినందించడం జరిగింది తదనంతరం వాసవి విద్యాసంస్థల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరపున మా వాసవి కళాశాల క్రీడాకారులు ప్రతినిత్యం వేయించడం చాలా సంతోషమని తెలిపాడు అలాగే చదువుతోపాటు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగిందిమా కళాశాల తరుపున పాల్గొన్న క్రీడాకారులు కబడ్డీ టీం ఎండి.ఆరిఫ్, మధు, శ్రీకాంత్, రాజు, విష్ణు రెడ్డి, గణేష్, చందు, పరితోష్, క్రికెట్ టీం. ధనుష్, జస్వంత్, రామ్ చరణ్, సతీష్, చరణ్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ . జనరల్ సెక్రటరీ.. శ్రీ.ఎం.డి రహమత్ , కళాశాల బృందం క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.





# గ్రామీణ ప్రాంతాల్లో పండుగ ఆనందం శాంతియుతంగా సాగాలి ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మన జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలి. ఈ సందర్భంగా ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ బుధవారం ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగను కుల, మత భేదాలు లేకుండా సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు అంతరాయం లేకుండా సాగేలా అందరూ సహకరించాలని సూచించారు. యువతను ఉద్దేశించి ఎస్ఐ రమేష్ చెప్పారు. మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, భవిష్యత్తును పాడు చేసుకోకూడదని. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు, వినియోగం, విక్రయం, సరఫరా, పండించడం చట్టపరంగా తీవ్ర నేరాలు అని, ఇలాంటి నేరాలలో ఇరుక్కోవడం తప్పించలేనిదని హెచ్చరించారు. అంతేకాక, రాత్రి వేళల్లో రహదారులపై బహిరంగంగా మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడదని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పర్యవేక్షించాలి, యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములవ్వాలి అని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో శాంతి, భద్రత కాపాడేందుకు అందరూ సహకరిస్తూ, పండుగ ఆనందాన్ని ఐక్యతతో పంచుకోవాలి అని ఎస్ఐ దీకొండ రమేష్ కోరారు.



## బోడుప్పల్ ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు

# మాజీ కార్పొరేటర్ అనిత యాదగిరి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కు చెందిన మాజీ కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఈ సందర్భంగా అనిత యాదగిరి మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధిస్తూ విజయదశమి సందర్భంగా మీయొక్క జీవితాలలో నిత్యం విజయం తారసపడుతూ మీరు అనుకున్న లక్ష్యాలు సాధించుకుంటూ మీ కుటుంబంతో సహా సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఇకనుండి మరి అనుకున్న పనిలో తప్పక విజయం సాధించాలని మీకు మీ కుటుంబ సభ్యులకు ప్రజలకు మరొకసారి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన గల యాదగిరి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటూ మీకు ఒక అన్నలాగా సోదరులారా మేము మమేకమై ఎప్పటికీ మీ కష్టసుఖాలు పాలుపంచుకుంటూ మీతో ఉంటామని మీకు మీ అందరికీ నిత్యం నిజమే సాధించాలని మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ప్రజలందరికీ మరొకసారి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను



# శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రసాదం ఇంటింటికి పంపిణీ

అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణీ చేయడం అమ్మవారు నాకు కల్పించిన అదృష్టమని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు. పట్టణంలోని 22 వ వార్డులో గొబ్బిళ్ళ కరుణాకర్, గోవిందు, వీరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు ప్రసాదాన్ని వార్డులోని 650 కుటుంబాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న అమ్మవారి విగ్రహం మహిమాన్వితమైనదని ఇక్కడ ఏది కోరుకుంటే అది జరుగుతుందని తెలిపారు. ఆ అమ్మవారి కృప కటాక్షాలు వార్డు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యుల కోరిక మేరకు లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహాదాత ఆమంచి లీలా నగేష్, ఉత్సవ కమిటీ సభ్యులు గొబ్బిళ్ళ కరుణాకర్, గోవింద్, వీరేష్, చీకూరి సాయికుమార్, కూతురు సతీష్, రాజేష్ తదితరులు ఉన్నారు.



# నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజలకు దసరా శుభాకాంక్షలు

ఏ కే ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది..... కట్టెబోయిన అనిల్ కుమార్ దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారని కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు చెడు ఎంత దుర్మార్గమైనదైన ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచిదే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ శాంతులతో సిరి సంపదలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని అన్నింట విజయాలు సాధించాలని కోరుకున్నట్టు తెలియజేశారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భరతమాత సేవలో శత వసంతాల ఆర్.ఎస్.ఎస్



మండికారి బాలాజీ అడ్వకేట్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అనైక్యతతో అల్లాడిపోతూ
అంటరానితనమనే జాడ్యంలో కూరుకుపోతూ
దాస్యశృంఖలాలలో బ్రతుకులీడుస్తూ
జీవచ్ఛంలా పడివున్న మన సమాజాన్ని
తట్టిలేపిన కేశవ బలిరామ్ హెడ్గేవార్
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థకు ఊపిరిపోసారు

పందొమ్మిది వందల ఇరవై ఐదు సంవత్సరాన
విజయదశమి రోజున పురుడోసుకున్న ఆర్.ఎస్.ఎస్
ఇరు సంధ్యల వేళలో
మైదానమనే కార్యక్షేత్రంలో
కార్యకర్తలను స్వయం సేవకులుగా తీర్చి
ఆటలాడుతూ పాట పాడుతూ
కులరహిత సమాజ నిర్మాణం కోసం
హిందువులలో ఐక్యత కోసం
మన సంస్కృతి సాంప్రదాయ రక్షణ కోసం
పరాయి మూకల పారద్రోలడం కోసం
జాతీయభావాలను పెంపొందించడం కోసం
భారతీయ విలువలు విశ్వానికి చాటడం కోసం
నాగపూరును కేంద్రంగా ఏర్పాటు చేసుకుని
సంఘశాఖలో హైందవ చైతన్య శంఖం పూరించింది
నమస్తే సదా వత్సలే మాతృభూమి
యని ప్రార్థనాగీత మాలాపన చేసింది

పిడికెడు మందితో ఏర్పాటయిన ఆర్.ఎస్.ఎస్
కాషాయ జెండానే గురువుగా స్వీకరించి
ఈ మట్టి తల్లిని మాతృమూర్తిగా భావించి
అనతి కాలంలోనే దేశమంతటా విస్తరించింది
శాఖోపశాఖలుగా ఏర్పాటయినది
భారత రెండవ సైన్యంగా నిలబడ్డది

డాక్టర్ హెడ్గేవార్ వారసుడిగా నిలబడ్డ
రెండవ సర్ సంఘ చాలక్
మాధవ సదాశివ గోల్వాల్కర్ చేతిలో
సంఘ%శీ% మరింతగా రాటు దేలింది

మహాత్మాగాంధీ హత్యానిందను తట్టుకొని
కడిగిన ముత్యమోలే కాషాయ కిరణమయి
చైనాతో యుద్ధ సమయంలో రణక్షేత్రాన దూకి
జవాన్లకు తన్ మన్ ధన రక్తదాన సహాయం చేసి
ప్రధాని నెహ్రూచే సెహభాష్ అనిపించుకొని
ఢిల్లీ పరేడ్ లో అధికారికంగా
ఘనవేశ్ తో కవాతు చేసింది
భారత్ మాతాకీ జై అని నినదించింది

దివిసీమ ఉప్పెన అయినైనా గానీ
రైలు మరియు జలప్రళయాలైనా
భూకంపాలొచ్చినా రణ క్షేత్రమైనాగానీ
ఆపద్బాంధవులలా స్వయం సేవకులు
ఖాకీ నిక్కరు చేతిలో కర్రతో వస్తారు
సంపూర్ణ సహాయ సహకార మందిస్తారు

హిందూ సంఘటన ద్వార సమాజాన్ని ఉద్ధరించి
సంఘ శాఖలో వ్యక్తి నిర్మాణం గావించి
చెల్లా చెదురైన హిందూ సమాజాన్ని ఒక్కటిచేసి
విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్
భారతీయ మజ్దూర్ సంఘ్ భారతీయ కిసాన్ సంఘ్
అఖిల భారతీయ విద్యార్థిపరిషత్
అనేకానేక సంస్థలతో సంఘ్ పరివారుగా ఏర్పాటై
కోట్లాదిమంది స్వయంసేవకులతో
అలరారుతోన్నది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

సంఘశాఖలో ఉత్తేజితులైన దేశభక్తులెందరో
నేను నాదనే స్వార్థాన్ని పాతరేసి
హైందవ రాష్ట్ర స్థాపనే లక్ష్యంగ చేసుకొని

దేశంకోసం తమ ప్రాణాలను అర్పించిన
త్యాగధనులను వీరులను స్మరియిస్తూ
గుండెలనిండా దేశభక్తిని నింపుకొని
దేశంకోసం జీవిస్తాం దేశంకోసం మరణిస్తాం
అని సంకల్పం తీసుకొని అఖండ భారతం
విశ్వగురు భారతం వైపు కదలాలని
తల్లి భారతి నుదుట సింధూరం దిద్దాలని కాంక్షిద్దాం
ఆర్.ఎస్.ఎస్ బాటలో పయనిద్దాం..
భారత మాతాకీ జై





# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# రావణాసురుని కంటే భయంకరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతం

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 1) సూర్యాపేట:రావణాసురుని కంటే భయంకరమైనది సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతమని గ్రీన్ క్లబ్ ట్రస్టు అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల రైస్ మిల్లర్స్ బిల్డింగ్ అసోసియేషన్ వద్ద 15 అడుగుల ప్లాస్టిక్ భూతాన్ని మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు దేశంలోని మొట్టమొదటిసారిగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ నివారణ పై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రజల్లో అవగాహన కనిపించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల తో భూతాన్ని తయారుచేసి విజయదశమి సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విజయదశమి నుండి ప్లాస్టిక్ ను తరిమివేస్తామంటూ ప్రతిజ్ఞ చేసి క్లాత్ సంచులు వాడాలన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ సహాయ కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు ముప్పారపు నాగేశ్వరరావు, తల్లాడ రామచంద్రయ్య తొణుకునూరు మురళీమోహన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి గౌసుద్దీన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ , జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## కానిస్టేబుల్ నుంచి ఎంపిడిఓ గా ఎంపికైన

# చిప్ప గణేష్ అభినందించిన కలెక్టర్

గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

# అక్కరాజుపల్లి గ్రామంలో లైన్‌మన్ సతీష్ కి ప్రమాదం

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల మండల పరిధిలోనిఅక్కరాజుపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్పు పనులు జరుగుతుండగా దుర్ఘటన చోటుచేసుకుంది. పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్‌ను మార్చే క్రమం సమయంలో లైన్‌మెన్ సతీష్ పనిచేస్తూ జారి పడటంతో కడుపు భాగంలో తీవ్ర గాయాలపాలయ్యాడు.వెంటనే గ్రామస్థులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడంతో, మాజి సర్పంచ్ వీరేందర్ తన స్వంత కారులోనే సతీష్‌ను జనగామ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు కడుపు లో రక్తం ఎక్కువ బ్లీడింగ్ అవుతుంది వెంటనే ఆపరేషన్ చెయ్యాలి అని వైద్యులు తెలుపడం తో పరిస్థితి విషమించడం తో అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆయనను హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో ప్రతి రైతు ఏ సమయంలో ఫోన్ చేసినా ఎలాంటి ఇబ్బంది లేకుండా సత్వరమే స్పందించి సహాయం అందించే వ్యక్తి సతీష్. అటువంటి అంకితభావం కలిగిన వ్యక్తికి ప్రమాదం జరగడంతో గ్రామం మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ఘటనలో మాజి సర్పంచ్ వీరేందర్ చూపిన చొరవ, మానవత్వం గ్రామ ప్రజల హృదయాలను తాకింది. క్షణం ఆలస్యం చేస్తే పరిస్థితి విషమించేదని వైద్యులు తెలిపారు బాధ్యతగా భావించి వెంటనే చర్యలు తీసుకొని సతీష్ ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషించిన సర్పంచ్‌పై ప్రశంసల తెలియజేశారు





# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్1ఉద్యోగి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

# హత్యయత్నం కేసు చెదించిన గోదావరిఖని 1 టౌన్ పోలీసులు.

**ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని**





గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి క్వార్టర్లో ఆర్ఎఫ్సీఎల్ అవుట్ సోర్సింగ్, ఫిజీషియన్ అసిస్టెంట్ యశ్వంత్ పై 07-01-2025 న హత్యాయత్నం జరిగిందని, ఇంటి వెనుక నుంచి ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో అతని గుర్తు తెలియని వ్యక్తులుతల, ముఖంపై దాడి చేశారని అతని భార్య ప్రతిమ పిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ను గోదావరిఖని ఏసీపీ రమేష్ ఆధ్వ ర్యంలో వన్టేన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, క్రైం టీమ్ వివిధ కోణాల్లో విచారణ జరిపారు. పలు కోణాల్లో విశ్లేషించిన పోలీసులు కుటుంబ సభ్యులు, బంధువులను విచారించారు. యశ్వంత్ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో నిందితుడి ముఖం రికార్డు కావడంతో దాని ఆధారంగా విచారణ చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతి నీ ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని విచారించగ ఈ నేరంలో పాలుపంచుకున్న మిగతా నిందితుల వివరాలను తెలియజేశారని, నిందితుని సమాచారం మేరకు మిగతా వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి బుధవారం రోజున వారిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరుగుతుందని గోదావరిఖని - 1ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు నలుగురు నిందితుల అరెస్ట్.నిందితుల వివరాలు. కన్నం ఛత్రపతి (20)స్టూడెంట్, విఠల్ నగర్, గోదావరిఖని. నల్లగుల ప్రసాద్ ఏ సన్నీ (20),విఠల్ నగర్, గోదావరిఖనిఅనవేని సాయి తేజ ఏ బచ్చలి చింటూ (26) కార్ డ్రైవర్, రాం నగర్, గోదావరిఖని కన్నం సంధ్య %ఖ/శీ% శ్రీనివాస్, కాంట్రాక్టు బేస్డ్ నర్స్, సింగరేణి ఏరియా, హాస్పిటల్, విఠల్ నగర్, గోదావరిఖని. లి(పరారిలో ఉన్నది)లినిందితుల నుండి కత్తి ,03 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.వివరాల్లోకి వెళితే...నిందితుడు కన్నం చత్రపతి విద్యార్థి, ,నిందితుడు తల్లి కన్నం సంధ్య సింగరేణి హాస్పిటల్ నందు కాంట్రాక్టు పద్ధతిలో స్టాఫ్ నర్స్ గా పని చేస్తుంది. సంధ్య హాస్పిటల్ నందు పనిచేసే క్రమంలో అక్కడే పని చేస్తున్నటువంటి మాడుగుల నాగరాజు, మాడుగుల దేవి అనే వ్యక్తులు హాస్పిటల్ లో పేషెంట్స్ కి డైపర్స్ మార్చే పనిలో పనిచేస్తుంటారు. మాడుగుల నాగరాజు,మాడుగుల దేవి స్, సంధ్య వద్దకు వచ్చి బెడ్ కి పరిమితమైన పేషంట్స్ ఉంటారు. వారికీ చికిత్స చేయుటకు పని చేస్తారని అడగగా యశ్వంత్ వద్ద డి ఎన్ హెూమ్ కేర్ సర్వీస్ నడిపే వ్యక్తి అదిక డబ్బులు తీసుకుని మీకు తక్కువ డబ్బులు ఇస్తూ పని చేయి%శీ%చుకుంటున్నాడు. అలాంటి వ్యక్తి వద్ద నేను పని చేయలేనని చెప్ప గా సంధ్య మాట్లాడిన మాటలు నాగరాజు, భార్య దేవి యశ్వంత్ కి చెప్పగా యశ్వంత్ రెండు మూడుసార్లు అసభ్య పదజాలంతో తిడుతూ, వేరే వ్యక్తులతో అక్రమ సంబంధాలు అంట కట్టినదని బాధపడి ఈ విషయం నిందితుడు ఛత్రపతి కి వచ్చి చెప్పుకోగా నిందితుడు ఛత్రపతి తన స్నేహితులైనటువంటి అనవేన సాయి తేజ ఏ చింటూ, నల్లంగుల ప్రసాద్ఏసన్నీ అనే వ్యక్తులకు చెప్పుకోగా యశ్వంత్ నీ ఏదైనా చేస్తే గాని నా పగ చల్లారాదు అని స్నేహితులకు చెప్పి, వాళ్లని కూడా నాకు సహకరించమని చెప్పగా వారు ఒప్పుకున్నారు. తేదీ 7-01-2025 రోజున ఛత్రపతి, నా తల్లి, అనవేణి సాయి తేజ ఏ చింటూ, నల్లంగుల ప్రసాద్ ఏ సన్నీ అందరం కలిసి యశ్వంత్ పై దాడి చేద్దామని ప్లాన్ చేసుకొని ఇంటి లోపలికి వెనుక గోడ దూకి వెళ్లారు. తల్లిని తిట్టాడు అనే కోపం ఛత్రపతి కత్తితో ఆర్ఎంపి యశ్వంత్ పైన విచక్షణ రహితంగా ముఖం పైన, తల పైన నరుకగా యశ్వంత్ అక్కడే కింద పడిపోయినాడు. అనంతరం అందరు ఇంటి వెనకాల ఉన్న గోడదూకి వెనుక నుండి సులబ్ కాంప్లెక్స్ రోడ్ రాంనగర్ నుండి ఇంటికి వెళ్లినారు. అనంతరం పోలీసువారికి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.నిందితులను చాకచక్యంగా పట్టుకోవడానికి కృషిచేసిన క్రైమ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ సదానందం శ్రీనివాస్ మరియు కానిస్టేబుళ్లు రమేష్ మధుకర్ శ్రీనివాస్లను సీఐ అభినందించారు.



## ఇప్పయిపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన

దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్బంగా గ్రామంలోని మహిళా మణులందరతో సామూహిక కుంకుమార్చన.హిందూ ఉత్సవ కమిటీ ఇప్పయిపల్లి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఘనంగా గ్రామంలోని మహిళలతో వేద పండితుల సమక్షంలో లలిత సహస్ర నామాలతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మాజీ సర్పంచి అనురాధ బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్,మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాలను పాటించినప్పుడే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఇప్పయిపల్లి గ్రామానికి చెందిన హిందూ ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 1)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ రెండవ లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల 17వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు .గత 17 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మానన్ స్వర్ణసింగ్, గంజి సంతోష్ కుమార్, గోరుగంటి దామోదర్ రావు, బెక్కం వెంకటేశ్వర్లు, వంగవీటి మధుసూదన్, పత్తేపురం లింగయ్య, మేరుగు హేమలత, సునీత, కళమ్మ, లక్ష్మి, జానకి, రేణుక, పద్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

సద్దాం హుస్సేన్ ఎంఏ బీఈడీ రాజనీతి శాస్త్రం ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1) చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఎండి సద్దాం హుస్సేన్ ఎంఎ రాజనీతి శాస్త్రం బిఈడి పాపన్నపేట.





## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ భువనగిరి 1 ప్రజా గొంతుక విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యక్రమం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. దుర్గామాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని అమ్మవారి కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.

## విజయదశమి శుభాకాంక్షలు..

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి జిల్లా కాంగ్రెస్ నాయకులు గణపురం బచ్చిరెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గణపురం బచ్చిరెడ్డి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# జైభీమ్ ప్రీమియర్ లీగ్ - 5 కు విశేష స్పందన

స్పాన్సర్లుగా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ యువ నాయకులు, ప్రజా ప్రతినిధులుఆటగాళ్లలో ఉత్సాహం నింపిన బోడంపాటి రవీందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి షాద్ నగర్, అక్టోబర్ 01(ప్రజా గొంతుక ): కొందుర్గ్ మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న జైభీమ్ ప్రీమియర్ లీగ్ %– 5 (జీభీపీఎల్–%5) క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానుల నుంచి విశేష స్పందనను సొంతం చేసుకుంటోంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, సమాజంలో ఐక్యతకు వేదికగా నిలుస్తున్న ఈ టోర్నమెంట్ ప్రతిరోజూ రసవత్తరంగా సాగుతోంది.ఆటగాళ్లకు ఉత్తేజం కలిగిస్తూ, పోటీలను మరింత ఉత్సాహవంతం చేయడానికి బీఆర్ఎస్ యువ నాయకుడు బోడంపాటి రవీందర్ రెడ్డి ముందుకు వచ్చారు. నిర్వాహకులు అడగగానే వెంటనే మొదటి బహుమతిగా రూ.30,000/–ను స్పాన్సర్ చేసి తన సహృదయాన్ని చాటుకున్నారు.అదే విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా టోర్నమెంట్‌కు ఆర్థిక సహాయం చేస్తూ రూ.25,000/– విరాళం అందించారు. "క్రీడలు అనేవి యువత శారీరక, మానసిక అభివృద్ధికి పునాది. %జీభీపీఎల్%–5 విజయవంతం కావాలి" అని ఆయన ఆశీస్సులు అందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ "ఇలాంటి సహకారం మాకు గర్వకారణం. నాయకులు, ప్రజా ప్రతినిధులు అండగా ఉండటంతో టోర్నమెంట్ మరింత ఉత్సాహంగా సాగుతోంది. భవిష్యత్తులో కూడా క్రీడల అభివృద్ధికి అందరూ అండగా నిలవాలని కోరుకుంటున్నాం" అన్నారు.ఈ టోర్నమెంట్‌ను వీక్షించేందుకు ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలి వస్తూ ఆటగాళ్లలో ఉత్సాహం నింపుతున్నారు. ప్రతి మ్యాచ్ రసవత్తరంగా సాగుతుండగా స్థానిక క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు.మొత్తం మీద %జీభీపీఎల్ –% 5 క్రీడా ప్రాంగణాన్ని క్రీడాస్ఫూర్తి, సామాజిక ఐక్యతతో నింపుతూ విజయవంతంగా ముందుకు సాగుతోంది.



# రవీంద్ర చారి కి "బెస్ట్ జర్నలిస్ట్ ఆఫ్ ది ఇయర్2025"దసరాఉత్సవఅవార్డు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం హైదరాబాద్ కొత్తపేటలోని సురభి లైట్ ఏసీ హోటల్‌లో జరిగిన డాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్%–%2025 కార్యక్రమంలో, పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి "బెస్ట్ జర్నలిస్ట్ ఆఫ్ ది ఇయర్ %–% 2025" అవార్డును మంగళవారం అందుకున్నారు. ప్రముఖ సినీనటి మోనాక్షి ముఖ్య అతిథిగా హాజరై ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.ఈ వేడుక పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం సమ్మిళితంగా అద్భుతంగా సాగింది. అతిథులు మాట్లాడుతూ..దసరా వంటి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయి. డాండియా నైట్స్ హైదరాబాద్ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ఉత్సవం అని పేర్కొన్నారు. దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ,దసరా ఉత్సవ అవార్డ్స్ సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వడం ద్వారా వారిని ప్రోత్సహిస్తున్నాయి అన్నారు.ఈ సందర్భంగా ఓదెల గ్రామం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, శంకర్, మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్, ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్యతో పాటు పత్రికా మిత్రులు, స్నేహితులు రవీంద్ర చారిని అభినందించారు. రానున్న రోజుల్లో మండలానికి మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

# నాగార్జున సాగర్ నియోజక వర్గం

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కుందూరు..... జై వీర్ రెడ్డి దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారని నాగార్జున సాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు చెడు ఎంత దుర్మార్గమైనదైన ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచిదే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ శాంతులతో సిరి సంపదలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని అన్నింట విజయాలు సాధించాలని కోరుకున్నట్టు తెలియజేశారు



## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి సుంకిరెడ్డి

# రాఘవేందర్ రెడ్డి ఉదారహస్తం

ఐదు లక్షల సహకారంలో భాగంగా మొదటి విడత చెక్ అందజేతకల్వకుర్తి, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక :నారాయణపూర్ తండాలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ –సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐదు లక్షల రూపాయల సహకారం ప్రకటించారు. ఆ మొత్తంలో భాగంగా ఈరోజు తొలి విడతగా రెండు లక్షల యాభైవేల రూపాయల చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీకలు, వాటి పునరుద్ధరణ, అభివృద్ధి మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ ఐక్యత ఫౌండేషన్ తోడ్పాటుగా ఉంటుందని హామీ ఇచ్చారుఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమ మాట నిలబెట్టుకుని ఈరోజు చెక్కును అందజేసిన రాఘవేందర్ రెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద సహకారం అందించడం గొప్ప ఉదారత అని, ఆయన భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ అంజ్య, ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహ, తార్సింగ్ తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్దూరు మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు::

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:01:: మద్దూరు న్యూస్:: నేడు దసరా పండుగ సందర్భంగా మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం మండల ప్రజలకు గాగిళ్లాపుర్ గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చెడు ఎంత దుర్మార్గమైనదైన, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం అనేది మంచినే వరిస్తుందని, లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ విజయదశమి అని వారు పేర్కొన్నారు. మరియు అమ్మల కన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రులు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గ మాతను పూజిస్తారని, ఆ జగన్మాత ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో, తులతూగాలని మండలంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ దుర్గమ్మ వారి దీవెనలు ఆశీస్సులు అందరిపై ఉండాలని మేక మల్లేశం అమ్మవారిని కోరారు.





# అమ్మవారి సన్నిధిలో శాలువాతో ఘన సన్మానం పొందిన మాజీ జెడ్పిటిసి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని పలు ఆలయాలలో ప్రతిష్టించిన దుర్గామాతలను బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓదెల మండల మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్ మండల ప్రజల ఆరాధన, భక్తి భావనలను అభినందించారు. ప్రజలందరూ అమ్మవారి కృపతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ప్రార్థించారు. అలాగే మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనతో కలిసి మల్లికార్జున స్వామి ఆలయ మాజీ ధర్మకర్త డాక్టర్ కనికిరెడ్డి సతీష్, బుద్దే కుమారస్వామి, బోడకుంట నరేష్, మెడికల్ స్వామిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా భక్తులు గంట రాములు యాదవ్‌ను అమ్మవారి సన్నిధానంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. దుర్గామాత ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, ప్రజలు హర్షాతిరేకంతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# సేవా చేయాలి .విజయం సాదించాలి : బీజేపీ





ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 1) రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ శ్రేణులు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మెదక్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో రిజర్వేషన్లు, ఎన్నికల గురించి మాట్లాడి ఆయన కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్, నాయకులు రాజేందర్,శ్రీరామ్ నరేష్,ఆకుల సుధాకర్,భూషణం,భాగేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జనగాం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



జనగాం జిల్లా కాంగ్రెస్ ఊపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డిజనగాం ప్రజా గొంతుక ప్రతినిధి అక్టోబర్ 1 జనగాం జిల్లా కాంగ్రెస్ ఊపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి ఈ శుభ సందర్భంలో జనగాం నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారుదసరా పండుగ మనకు ధైర్యం, న్యాయం, సమానత్వం అనే విలువలను గుర్తు చేస్తుంది.ప్రతి ఇంటిలో సిరిసంపదలు వెల్లివిరియాలి, సుఖసంతోషాలు నిండాలి.మన సమాజంలో చెడు శక్తులు నశించి, మంచి శక్తులు విజయం సాధించాలి.పండుగ సందర్భంగా ప్రయాణాలు చేసే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ప్రత్యేకంగా కోరుకుంటున్నాను నర్సింహా రెడ్డి అన్నారు.

# సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనం.. దసరా



సాంస్కృతిక జీవన విధానంలో ప్రత్యేకస్థానంతెలంగాణ ప్రజలకు వి.ఛత్రు నాయక్ విజయదశమి విషెస్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ వి.ఛత్రు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని సీఎం గుర్తుచేశారు. తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ వి.ఛత్రు నాయక్ దుర్గామాతను ప్రార్థించారుఋ

# విజయదశమి శుభాకాంక్షలు..




చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి దిశా కమిటీ మెంబర్ డాక్టర్. జానకిరామ్ చౌహన్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్.జానకిరామ్ చౌహన్ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విదంగా మాట్లాడారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు.చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు.సమాజంలో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు ప్రజలు జరుపుకోవాలని సూచించారు.జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్టల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం02అక్టోబర్2025

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

మహిషాసురమర్ధిని రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కల్వకుర్తి, అక్టోబర్ 01 (ప్రజా గొంతుక: కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. దశమి ఉత్సవాల సందర్భంగా మహిషాసురమర్ధిని రూపంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతూ, ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు రాఘవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువ, మెమెంటోతో సత్కరించారు. తరువాత లింగాసానిపల్లి గ్రామంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై, దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారి పోలగిరి బాబు, సంబు, తరుణ్, వాస శేఖర్, ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్, శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాసులు, కాల్వ రమేష్, జూలూరి రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే లింగాసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, శేఖర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి, సత్యం, బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.



# దుర్గామాత చిత్రీకరణ...

మనోహరాబాద్ 01అక్టోబర్(ప్రజా గొంతుక) దేవి నవరాత్రుల సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మ చారి దుర్గామాత చిత్రాన్ని రూపొందించడం జరిగింది. ఈ చిత్రంలో కాళికా దేవి మహిషాసురుడిని త్రిశూలంతో సంహరిస్తున్న భీకర దృశ్యం కనువిందు చేస్తోంది. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని వారు కోరారు.



# శ్రీమహిషాసురమర్ధిని దేవి గా దర్శనమిచ్చిన మద్దెలమ్మ తల్లి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం కోయలగూడెం మద్దెలమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా(పదవ)రోజు అమ్మవారినీ విశేషఅలంకరణతో శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, ఘనంగా అలంకరించడం జరిగింది. ప్రాతఃకాలం నుండే అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, హెూమాలు జరిపించారు. గ్రామ ప్రజలు సోదరీమణులుపెద్దఎత్తున మద్దెలమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారిని ఘనంగా అలంకరించడం జరిగింది. మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేశారు. అనంతరం,అన్నప్రసాదాల కార్యక్రమాన్ని,ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు,విగ్రహా దాతలు,అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలకు సహకరించిన దాతలు, అమ్మవారి మాలదారణ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# స్టేట్ బెస్ట్ ఇన్నోవేటివ్ టీచర్ గా బానోతు రవీందర్ కు ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్: నిరంతరం విద్యార్థుల ఎదుగుదలనే ధ్యేయంగా తపించే,విలువలతో కూడిన జీవితం,ఉన్నత క్రమశిక్షణ కలిగి పిల్లలను సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని సదుద్దేశంతో వారికి అందుబాటులో ఉన్న వస్తువులను,పరికరాలను, పరిసరాలను ఆధారంగా చేసుకొని అత్యంత సులభంగా తక్కువ ఖర్చుతో దొరికే వస్తువులతో తమ ఇంట్లోనే కృత్యం చేసే విధంగా తయారు చేయాలని విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లుట్లలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న బానోతు రవీందర్ ప్రోత్సహించడం జరిగింది. మనకు అందుబాటులో ఉన్న "లో కాస్ట్ -నో కాస్ట్" వస్తువుల ద్వారా విద్యార్థులకు వారికి అవసరమైన సైన్స్ ప్రయోగాలు చేయడం జరిగుతుంది. విద్యార్థులు చాలా ఆనందంగా కృత్యాలను,తమ చేతులతో పట్టుకుని తయారు చేస్తారు. విద్యార్థులు సైన్స్ విషయ పరిజ్ఞానాన్ని అందించే సామర్థ్యం కలుగుతుంది. సృజనాత్మకతను సైన్స్ ప్రావీణ్యతను పెంచి,శాస్త్రీయ అంచనాలు, పరిశీలనాత్మకతను రేకెత్తించేందుకు,భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానం పట్ల ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుంది. గతంలోరాష్ట్రీయ ఆవిష్కార సప్తహ, రాష్ట్రస్థాయి సృజనోత్సవం, హైదరాబాద్ ఫెస్ట్,రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో పాల్గొనడం జరిగింది. అలాగే బాల విజ్ఞాన మేళా,తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్, రాష్ట్ర,జిల్లా చెకుముకి సైన్స్ సంబరాలు,సృజనోత్సవం, కళా ఉత్సవ్, స్వచ్ఛ భారత్, బడిబాట,హరితహారం, సైన్స్ ఫెయిర్, సైన్స్ టాలెంట్ టెస్ట్ ,సైన్స్ సెమినార్, కాకతీయ వైభవ్ సప్తాహ, సైబర్ అవేర్నెస్ వంటి కార్యక్రమాలలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి బహుమతులను పొందారు. రాష్ట్ర స్థాయి స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ గ్రాండ్ ఫినాలే 2021,సైన్స్ ఫెయిర్ లో భాగంగా ఉపాధ్యాయ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం, తెలంగాణ రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు-2023 జనగామ జిల్లాలో నిర్వహించడం వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. బానోతు రవీందర్ కు జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ,హైదరాబాద్ వారు ప్రకటించిన రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో మై గేట్ సీఈవో అనీష్ ఆంటోనీ,జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ బాధ్యులు అరుణ్ కుమార్ చే శాలువా సర్టిఫికెట్లతో పాటు 5000 రూపాయల రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా బానోతు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ప్రతి రోజు నూతనోత్సహంతో కాలంతో పాటు కొత్త మార్పులు అనుగుణంగా మారాలని,విద్యార్థులకు అర్థమయ్యేలా ఆహ్లాదాన్ని కలిగించేలా బోధించాలని తెలిపారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు,నా వృత్తి జీవితంలో సహకరించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు,నన్ను గుర్తించి అవార్డును అందజేసిన జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.




# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

ప్రజాగొంతుక /బచ్చన్నపేట మండలం మండల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్, ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని, మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



# బిజెపి నుండి చేరికలు ఆవాస్తవం...

బిజెపి పార్టీకి వీరికి ఎలాంటి సంబంధం లేదు ..ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో కట్కూర్ గ్రామానికి చెందిన కాదునూరి పాండు ,ఐలయ్య చేరినట్లుగా వచ్చిన వార్తను ఖండిస్తున్నామని జనగామ జిల్లా ఓబీసీ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ ఏనుగుల ఎర్ర రామన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్కూర్ గ్రామానికి చెందిన పాండు, ఐలయ్య బిజెపి పార్టీకి చెందినవారు కాదని వారు గతంలో ఎమ్మెల్యే ఎన్నికలలోనే వేరే పార్టీలో చేరి అందులో మనుగడ లేక ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరి స్థానిక ఎన్నికలు వస్తున్న సందర్భంగా బిజెపి పార్టీ పైన బురదజల్లే రాజకీయం చేస్తున్నారని, వారి ఆటలు ఇక సాగమని హెచ్చరించారు. అసలైన బిజెపి కార్యకర్త పార్టీ మారారని దేశం కోసం సేవ చేయడానికి ముందుంటారని రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కమలం పువ్వు జెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.




# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవం

మహమ్మదాబాద్ అక్టోబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం దేశాయి పల్లి గ్రామంలో సంఘ శతాబ్ది ఉత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల కృష్ణ జి పాల్గొని హిందువులు ఐక్యమై దేశ సంరక్షణకు పాటుపడాలని పర్యావరణాన్ని కాపాడుతూ దేశ ఉత్పత్తులను ఉపయోగిస్తూ దేశాన్ని సంఘటన చేయాలని పిలుపునిచ్చారు సమాజ హితం కోసం దుష్టశక్తులను పాలదోరాలని పిలుపునిచ్చారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ దేశ ఇతను కోరే యువకులను తయారు చేస్తూ దేశ సంస్కృతినీ కాపాడే మార్గ నిర్దేశం చేస్తుంది అని చెప్పారు దేశం ఉత్తమమైన స్థానంలో నిలిపేమార్గమే మన మార్గం అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో దేశయిపల్లి స్వయం సేవకులు పాల్గొన్నారు









# గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిపండుగలను పురస్కరించుకుని బచ్చన్నపేట మండల గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. మండల ,ప్రజలకు ,గ్రామ ప్రజలకు ,నాయకులకు, కార్యకర్తలకు, హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జంగిటి నరేష్ కు ఘన సన్మానం



పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు సరైన గుర్తింపు...ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం  బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు  జంగిటి నరేష్ కు ఎస్సీ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ గా నియామకమైనందున బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్మానించడం జరిగింది. అనంతరం వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని, దానికి ఉదాహరణ జంగిటి నరేష్ ఉన్నత పదవి లభించడం అని అన్నారు. ఈ సందర్భంగా జంగిటి నరేష్ మాట్లాడుతూ  నాకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ఎంపీ చామల కిరణ్ ,జనగామ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు కొమ్మురీ ప్రతాపరెడ్డి, ఆరే ప్రశాంత్ గౌడ్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం సీనియర్ నాయకులు బాలకిషన్ , జిల్లా రాజేశ్వర్, మహాత్మ చారి, ఎండి గౌస్, జిల్లా సందీప్, బల్లపూ యాదగిరి, మిన్నెలాపురం సిద్ధులు, వద్దేపల్లి వెంకటరెడ్డి, అట్ల నర్సిరెడ్డి, పందిపెల్లి నర్సిరెడ్డి, ఎనుముల భాస్కర్, చెరుకూరు శ్రీనివాస్, కొండ హరికృష్ణ,  ఎండి యాకుబు,  గుంటుపల్లి హరినాథ్, కర్రే రవి, కుమ్మరి సత్తయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కంఠం కరుణాకర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.